తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

బోనకల్లు, జనవరి 18: నిరుపేదలకు రేషన్‌కార్డులు మంజూరు తర్వాతే పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజేయులు మాట్లాడుతూ కొత్త రేషన్‌కార్డుల కోసం ప్రజాపాలనలో వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. 22 గ్రామ పంచాయతీల్లో రేషన్‌కార్డుల సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల వద్ద ఉన్న జాబితాలో సగం మాత్రమే ఉన్నాయన్నారు. ఈ నెల 26న ప్రభుత్వం ఇచ్చే నాలుగు పథకాలు నిజమైన అర్హులకు అందుతాయో లేదోనని ప్రజల్లో నమ్మకం పోయిందన్నారు. కార్యక్రమంలో నాయకులు యంగల ఆనందరావు, జక్కుల రామారావు, ఆకెన పవన్, వంగాల కృష్ణ, గుంపుల జయరాజు, రెడ్డిమల్ల సంఘమేశ్వరరావు, నిడిది శ్రీనివాసరావు, వంగాల రామచంద్రరావు, ఏఐవైఎఫ్ నాయకులు జీ.మనీష, వై.గిరి, తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానం చేసిన మహేశ్

–రోడ్డు ప్రమాదంలో డెడ్ అయిన బ్రెయిన్

హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో మహేశ్‌కు నివాళి అర్పిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్‌లు

కూసుమంచి, జనవరి 18: రోడ్డు ప్రమాదంలో విగత జీవిగా మారి మూడు రోజులు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. కొడుకు మరణానంతరం అవయవాలను దానం చేసి కుటుంబ సభ్యులు దాతృత్వం చాటుకున్న ఘటన కూసుమంచి మండలం చేగొమ్మలో శనివారం చోటు చేసుకున్నది. చేగొమ్మలో వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగిస్తున్న బుర్రా వీరబాబు, జానకమ్మలకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మహేశ్ (26) కూసుమంచిలో ఇటీవలే ఫ్లెక్సీ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ నెల 14న చింతల్‌తండా సమీపంలో ఉన్న మక్క చేనుకు మందు కొట్టి సోదరుడు సురేశ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా అదే గ్రామానికి చెందిన తిరుపతిరావు వాహనాన్ని వెనుక నుంచి ఢీ కొట్టడంతో మహేశ్ తలకు గాయమై నుదుటి ఎముక మెదడుకు గుచ్చుకుని అపస్మారక స్థితిలో చేరుకున్నాడు. వెంటనే మహేశ్‌ను ఖమ్మం తరలించగా పరిస్థితి విషమించటంతో హైదరాబాద్ తరలించారు. అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధ రాత్రి మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మహేశ్ అవయవాలు మరోకరికి ఉపయోగపడతాయని వాటిని దానం చేయాలని ఆసుపత్రి సిబ్బంది వీరబాబు కుటుంబ సభ్యులను కోరగా అందుకు అంగీకరించి తమ దాతృత్వాన్ని చాటుకొన్నారు. అవయవ దానం అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్‌లు మహేశ్ భౌతికకాయానికి నివాళి అర్పించారు. మహేశ్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శనివారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు అభ్యంతరకరం

– రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

మాట్లాడుతున్న ఎంపీ రేణుకాచౌదరి

మామిళ్లగూడెం, జనవరి 18: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్ వేదికగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి అన్నారు. ఆమె శనివారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతతత్వ విధానాలను అవలంబిస్తున్నదని విమర్శించారు. దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్.. దేశానికి చేసిన సేవలు మరువలేవని, ఆర్థిక సంస్కరణలకు ఆయన ఆద్యుడని అన్నారు. కొత్తగూడెంలో విమానాశ్రయం నిర్మాణం విషయమై కేంద్ర విమానయాన శాఖ మంత్రితో మాట్లాడుతున్నామని అన్నారు. ముందుగా, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ, నాయకులు మానుకొండ రాధాకిషోర్, మద్ది శ్రీనివాసరెడ్డి, ఎండీ ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

ప్రీవేబిన్ ఆపరేటర్‌గా పదోన్నతులు కల్పించాలి

కిష్టారం ఓసీ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆపరేటర్లు

సత్తుపల్లి టౌన్, జనవరి 18: ప్రీవేబిన్‌లో విధులు నిర్వహించే ఉద్యోగులకు ప్రీవేబిన్ ఆపరేటర్‌గా పదోన్నతి కల్పించాలని ఫిట్ సెక్రటరీ గాజే బాలాజీ ఆధ్వర్యంలో కిష్టారం ఓసీ మేనేజర్ రామకృష్ణకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కొన్ని సంవత్సరాలుగా కిష్టారం ఓసీలో ప్రీవేబిన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వారికి కన్వేయర్ ఆపరేటర్‌గా డెసిగ్నేషన్ ఇవ్వడం జరిగిందని, కానీ వారు ట్రల్ లోడింగ్, వ్యాగిన్ లోడింగ్ పని చేస్తున్నారని వీరికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని కోరారు. కిష్టారం ఓసీలో ప్రీవేబిన్ ఆపరేటర్ పోస్టుకు వీటీసీ, పంపించి శిక్షణ ఇప్పించి సీవోపీగా కాకుండా ప్రీవేబిన్ ఆపరేటర్‌గా పరిగణించి వీరికి ఇచ్చిన సీవోసీకి బదులుగా ప్రీవేబిన్ ఆపరేటర్ డెసిగ్నేషన్‌గా పదోన్నతి కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వరరావు, కోటి, నజీర్, శ్రీనాథ్, అరుణ్, అన్వర్, హమీద్, నర్సింహరాజు, వామనమూర్తి, పిచ్చయ్య, ధనాల రాము, యు.వెంకన్న, ధరావత్ రమేశ్, వేముల అశోక్, మంగరాజు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లపై చర్య తీసుకోవాలి

విలేకరుల సమావేశంలో ఇండో ఖతర్ విల్లాల యజమానుల డిమాండ్

వివరాలు వెల్లడిస్తున్న విల్లా యజమానులు

కొణిజర్ల, జనవరి 18 : వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని విల్లాల యజమానులు డిమాండ్ చేశారు. కొణిజర్లలోని గ్రీన్ ల్యాండ్ ఇండో ఖతర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విల్లాల యజమానులు మద్దెల నటరాజ్, తుమ్మలపల్లి ప్రవీణ్, కొప్పుల రాధాకృష్ణ, కోనేరు ప్రసాద్ మాట్లాడారు. తాము 2015 నుంచి 2022 మధ్యలో విల్లాలను డెవలపర్ పొలిశెట్టి గిరి ద్వారా కొనుగోలు చేశామని, డీటీసీపీ లేఔట్లు, ఇతర అనుమతులు పొంది పలు బ్యాంకు ద్వారా తనఖా రుణంతో కొనుగోలు చేశామని చెప్పారు. ఈ స్థిరాస్తిని గ్రీన్‌ల్యాండ్ నిర్వాహకుల్లోని పలువురు ఉద్దేశపూర్వకంగా కుమ్మక్కై డిసెంబర్ 28వ తేదీ అర్ధరాత్రి తమ స్థిరాస్తి నివాసాలను ప్లాట్లుగా చూపుతూ ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారని వారు పేర్కొన్నారు. విల్లాలు నిర్మించిన స్థలాలను ఖాళీ ప్లాట్ల పేరిట రిజిస్ట్రేషన్ చేసిన విషయంలో మక్కెన రాము, ముళ్ల కిశోర్, కర్నాటి శరత్, గొడవర్తి నాగేశ్వరరావుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆయా రిజిస్ట్రేషన్లు వెంటనే రద్దు చేయాలని వేడుకున్నారు. సబ్ రిజిష్ట్రార్ రామచంద్రయ్య సస్పెండ్ చేశారని, ఇతర సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాగా..

పొరపాటును సరిదిద్దుకుంటాం..: మక్కెన రాము

విల్లాలు డబుల్ రిజిస్ట్రేషన్ జరిగాయని తాము గుర్తించినట్లు గ్రీన్‌ల్యాండ్ నిర్వాహకుడు మక్కెన రాము వైరా సబ్ రిజిస్ట్రార్‌కు లేఖను అందించారు. విక్రయ లావాదేవీల రద్దుకు వారు సహకరించడానికి ముందుకొచ్చారని, సంబంధిత రిజిస్ట్రేషన్ క్యాన్సిలేషన్‌కు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. కేవలం పై ప్లాట్లు మాత్రమే కాదు, అర్ధరాత్రి జరిగిన 64 రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిబంధనలకు విరుద్ధమేనని ఇండో ఖతర్ డెవలపర్ పొలిశెట్టి గిరి తెలిపారు. ఇరువర్గాల మధ్య జిల్లాలోని అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కొమ్ము కాస్తూ స్థల వివాదానికి రాజకీయ రంగు పులుముతున్నట్లు చర్చ జరుగుతున్నది.

SANKRANTI BLOCK BUSTER
విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
మీరజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
ఎఎంఆర్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట
ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్
టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ
ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ
సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్
జెపి ఎ/సి - చందానగర్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

THE KING OF SANKARANTHI
BLOCK BUSTER HUNTING
విజయవంతమైన 2వ వారం

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
మీరజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
ఎఎంఆర్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట
ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్
టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ
ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ
సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్
జెపి ఎ/సి - చందానగర్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

BLOCK BUSTER PONGALUU
నేడే చూడండి

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC CINEMAS యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
Dolby Atmos 4k Laser Projection
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
మీరజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
ఎఎంఆర్ - మౌలాలి
PVR గలేరియా - పంజాగుట్ట
ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
CCPL - మల్కాజ్‌గిరి
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
మంత్రామాల్ - అత్తాపూర్
టివోలి - సికింద్రాబాద్
సుధ - శాలిబండ
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
షా కాంప్లెక్స్ - చింతల్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ప్లాటినమ్ - అమీర్‌పేట్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
స్కైమాల్ - సనత్‌నగర్
ఎం.పి.మాల్ - కాచిగూడ
ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ
సినీమార్ట్ - ఆర్.సి.పురం
అశోక ఎ/సి - వై.జంక్షన్
జెపి ఎ/సి - చందానగర్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో